- 12 రోజుల్లో 1000 కిలోమీటర్ల పరుగు
- జూలై 1 నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు
- 3 నిమిషాల్లో జ్యువెలరీ షాప్ దోచేశారు
- పాఠ్యపుస్తకంలోంచి 'బాబ్రీ' పదం కట్
- అమరావతి నిర్మాణానికి 30 నెలల ప్లాన్

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

సోమవారం MONDAY 17.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 354 ‖ వెల (Price) రూ.6.50

ఏకాదశి

సోమవారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-52. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి పూర్తి. నక్షత్రం: చిత్త పగలు 1-50 వరకు, తదుపరి స్వాతి. వర్జ్యం: రాత్రి 7-56 నుంచి రాత్రి 9-41 వరకు. రాహుకాలం: ఉదయం 7-21 నుంచి ఉదయం 9-00 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-43 నుంచి పగలు 1-35 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-20 నుంచి సాయంత్రం 4-13 వరకు. అమృతకాలం: ఉదయం 6-44 నుంచి ఉదయం 8-30 వరకు. నిర్జల ఏకాదశి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



# కౌంటింగ్‌లో గోల్‌మాల్!?

## పోలైన ఓట్ల కన్నా లెక్కించినవే ఎక్కువ.. 140కి పైగా నియోజకవర్గాల్లో మాయ!

- పోలైన ఓట్లకు, కౌంటింగ్‌కు కుదరని లెక్క
- 2 నుంచి 3,811 ఓట్ల వరకు వ్యత్యాసం
- చాలా సెగ్మెంట్లలో తక్కువగానూ లెక్కింపు
- 5 దశల వరకూ ఓటింగ్ శాతమే వెల్లడి.. విమర్శల తర్వాతే ఓట్ల వివరాలిచ్చిన ఈసీ

**లోక్‌సభ ఎన్నికలపై 'ది వైర్' సంచలన కథనం**

న్యూఢిల్లీ, జూన్ 16: లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కౌంటింగ్‌కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం గణాంకాలను ఉటంకిస్తూ న్యూస్ వెబ్‌సైట్ 'ది వైర్'లో తాజాగా ప్రచురితమైన ఓ ఆర్టికల్ సంచలనంగా మారింది. చాలా నియోజకవర్గాల్లో ఈవీఎంలలో పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు మధ్య భారీ తేడాలు › 8వ పేజీలో



# ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చు


- సాధ్యమేనన్న టెస్లా సీఈవో ఎలాన్ మస్క్
- మనుషులు లేదా ఏఐతో హ్యాకింగ్ ముప్పు
- ఎన్నికల్లోంచి వాటిని తొలగించాలని సూచన
- భారత్‌లో ఈవీఎంలను హ్యాక్ చేయలేరు: కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్
- ఏదైనా హ్యాక్ చేయొచ్చు.. మస్క్ కౌంటర్ › 8

## త్వరలో కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు

- ఆగస్టు 1 నుంచి అమల్లోకి తెచ్చే యోచనలో ప్రభుత్వం
- చార్జీల పెంపు కార్యాచరణపై వ్యాపారుల్లో ఆందోళన
- ఇప్పటికే రాష్ట్రంలో రియల్ కార్యకలాపాల్లో స్తబ్ధత › 3

## రేవంత్ ఇంటి వద్ద టీచర్ల పడిగాపులు

పదోన్నతులపై వినతికి దొరకని అపాయింట్‌మెంట్ › 10




# నీట్‌పై మాట్లాడరేం?

**'పరీక్షాపే చర్చ' నిర్వహించే ప్రధాని వెంటనే స్పందించాలి**

- కేంద్రం నిర్లక్ష్య వైఖరిని వీడాలి.. సమగ్ర విచారణ జరిపించాలి
- అక్రమాల బాధ్యులను శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలి
- కేంద్రానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ): నీట్ నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరీక్ష రాసిన లక్షలాదిమంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కేంద్రంలోని ఎన్డీయే సర్కారుకు ఆదివారం బహిరంగలేఖ విడుదల చేశారు. కష్టపడి చదివి డాక్టర్ కావాలని కలలుగన్న విద్యార్థులపై, వారి తల్లిదండ్రుల ఆశలపై నీట్ వ్యవహారం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. బీహార్‌లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు › 3వ పేజీలో

## నీట్‌లో అక్రమాలు నిజమే!




- రెండుచోట్ల వెలుగులోకి వచ్చాయి.. కేంద్ర విద్యామంత్రి అంగీకారం
- ఎన్టీఏ తీరు మారాలని వ్యాఖ్య.. దోషులను వదిలిపెట్టేది లేదని వెల్లడి
- బీహార్‌లో పేపర్ లీక్ నేరాన్ని అంగీకరించిన ఇద్దరు నిందితులు
- నీట్‌పై రెండు రోజుల దేశవ్యాప్త ఆందోళనకు విద్యార్థుల పిలుపు › 8



# విచారణ కాకుండానే తీర్పు ఇస్తరా?

- పక్షపాత ధోరణిలో కమిషన్ చైర్మన్
- కాంగ్రెస్ నేతల అభిప్రాయాలకు వంత
- రెండు ప్రభుత్వాల మధ్య అవినీతా?
- సూపర్ క్రిటికల్ టెక్నాలజీ గురించి తెలియనివాళ్లు మాట్లాడుతున్నరు
- పీజీసీఐఎల్ నిబంధనల మేరకే ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్తు ఒప్పందం › 2
- మీడియాతో మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

**కేసీఆర్ లేఖపై నిపుణులతో చర్చిస్తా**

అభ్యంతరాలపై పరిశీలన: జస్టిస్ నర్సింహారెడ్డి

## త్వరలో మద్యం ధరల పెంపు?

- ఆలోచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇటీవలి మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలోనూ ధరల ప్రస్తావన
- లాభనష్టాలపై అధికారుల బేరీజు
- లక్ష్యానికి అనుగుణంగా టార్గెట్లు!



హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ): మద్యం ప్రియులకు భారీ షాక్ ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. మద్యం ధరల పెంపుపై ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ధరల పెంపు పక్కా అని, అయితే అది ఇప్పుడా? లేదంటే కొన్ని రోజుల తర్వాతా? అన్న విషయంలో స్పష్టత లేదన్న చర్చ జోరుగా సాగుతున్నది. కొత్త మద్యం బ్రాండ్లకు అనుమతులిచ్చి ఆపై మద్యం ప్రియుల నుంచి వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గిన రేవంత్ సర్కారు ఇప్పుడు ధరల › 3వ పేజీలో




# 'చీఫ్ మినిస్టర్ భట్టి'

చిన్న అక్షరాల్లో 'డిప్యూటీ'

- హైదరాబాద్‌లో వెలిసిన ఫ్లెక్సీలు.. కాంగ్రెస్‌లో కలకలం
- ఇప్పటికే రేవంత్, భట్టి మధ్య విభేదాలంటూ ప్రచారం

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ): డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లో పలు చోట్ల వెలిసిన భారీ ఫ్లెక్సీలు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతున్నాయి. వీటిల్లో భట్టి విక్రమార్క, ఆయన భార్య నందిని నిలువెత్తు ఫొటోలు ముద్రించి, కింద పెద్ద అక్షరాలతో హ్యాపీ బర్త్ డే చీఫ్ మినిస్టర్ అని రాసి చిన్న అక్షరాలతో › 3వ పేజీలో

